# విశాల భారతి

తెలుగు దిన పత్రిక

epaper:vishalabharati.com

శుక్రవారం, హైదరాబాద్ 27.06.2025 | 24 క్యారెట్లు 1,00.750 | కిలో వెండి 1,20,000 | 26 °C | సంపుటి:3 | సంచిక: 180

www.vishalabharati.com




## నిజామాబాద్ పసుపుబోర్డు రైతులకు గర్వకారణం

**నిజామాబాద్:** నిజామాబాద్ ప్రాంత రైతులకు పసుపు బోర్డు బహు మతి అని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. నిజామాబాద్‌లో పర్యటి స్తున్న ఆయన.. మీడియా సమావేశంలో మాట్లాడారు. పసుపు బో ర్డు కార్యాలయాన్ని కేంద్ర హోం మంత్రి అమిత్ షా ప్రారంభిస్తారని చెప్పారు. ప్రారంభోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తామని పేర్కొన్నారు. సీఎం రేవంత్‌రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే ఫోన్‌ట్యాపింగ్ కేసును సీబీఐతో దర్యాప్తు చేయించాలని డిమాండ్ చేశారు. పసుపు బోర్డు ఏర్పాటు నిజామాబాద్ ప్రజలు గర్వించాల్సిన సమయం అని బిజెపి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా పసుపు బోర్డు లోగోను ఆవిష్కరించారు. 29న పసుపు బోర్డు ఆఫీస్ ను హోం మంత్రి అమిత్ షా ప్రారంభిస్తారని, పలు రాష్ట్రాలు కోరినా కేంద్రం నిజామాబాద్ కే బోర్డు కేటాయించిందని అన్నారు. ఫోన్ ట్యాపింగ్ పై సిబిఐతో విచారణ జరిపించాలని, ట్యాపింగ్ చేసింది పోలీసులే కాబట్టి సిబిఐకి అప్పగించాలని డిమాండ్ చేశారు.



## సీఎం రేవంత్ రెడ్డి అవినీతి చక్రవర్తి

- పుస్తకం ప్రచురించి పంచుతాం
- కేవలం 18 నెలల్లోనే 2 లక్షల కోట్ల అప్పులు
- తెచ్చిన అప్పులపై శ్వేతపత్రం విడుదల చేయాలి
- పోలవరంలో భద్రాచలం మునుగుతున్న స్పందన ఏదీ
- ఎమ్మెల్సీ కవిత ఘాటు విమర్శలు

2



## జీరో గ్రావిటీకి అలవాటు పడుతున్నా..

అంతరిక్షం నుంచి శుభాన్షు శుక్లా సందేశం

2

# డ్రగ్స్‌పై యుద్ధం

- డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తెలంగాణ
- ప్రత్యేకంగా ఈగల్ టీం
- సీఎం రేవంత్ కీలక నిర్ణయం
- ఈగల్ వ్యవస్థ రానుంది
- శిల్పకళా వేదికలో అంతర్జాతీయ యాంటీ డ్రగ్, ఇల్లీగల్ ట్రాఫికింగ్ డే
- యాంటీ నార్కోటిక్స్ బ్యూరో ఆధ్వర్యంలో కార్యక్రమం






**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

తెలంగాణ ప్రభుత్వం సుపరిపాలన అందించేందుకు కీలక నిర్ణయాలు తీసుకుంటుంది. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో చెరువులు, కుంటలు, ప్రభుత్వ స్థలాలు, నాలాలు, పార్కులు ఆక్రమించి చేపట్టిన నిర్మాణాలను కూల్చివేసేందుకు హైడ్రా వ్యవస్థను తీసుకొచ్చారు. ప్రత్యేకంగా తీసుకొచ్చిన ఈ వ్యవస్థ ద్వారా ఇప్పటికే వందల నిర్మాణాలు నేలమట్టం చేశారు. హైడ్రా పేరు చెబితేనే అక్రమ నిర్మాణదారుల గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయి. తాజాగా హైడ్రా లాంటి మరో కొత్త వ్యవస్థను తెలంగాణ సర్కార్ తీసుకొచ్చింది. తెలంగాణను మాదక ద్రవ్యాల రహిత

మిగతా 2లో



## సర్కార్ నిర్లక్ష్యం వల్లే డేంజర్‌లో జూరాల ప్రాజెక్ట్

- ప్రాజెక్టులోని తొమ్మిదో నెంబర్ గేట్ రోప్ తెగింది
- కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణం
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ల కల్వకుంట్ల తారకరామారావు
- ఒక్క ఇటుక పేర్చడం కూడా ముఖ్యమంత్రికి చేతకాదు

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

జూరాల ప్రియదర్శిని ప్రాజెక్టులోని తొమ్మిదో నెంబర్ గేట్ రోప్ తెగిపోవడం కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ల కల్వకుంట్ల తారకరామారావు విమర్శించారు. ఒక్క ఇటుక పేర్చడం కూడా చేతకాని ముఖ్యమంత్రికి.. కనీసం ఉన్న ప్రాజెక్టు నిర్వహణ కూడా రాకపోవడం వల్లే ఇవాళ జూరాల ప్రాజెక్టు డేంజర్‌లో పడిందన్నారు. ప్రతిఏటా వరద వస్తుందని తెలిసినా స్పిల్ వే వద్ద మెయింటెనెన్స్ పనులు చేయించడంలో రేవంత్ సర్కారు నిర్లిప్తత స్పష్టంగా కనిపిస్తోందన్నారు. జూరాలకు క్రమంగా వరద ఉధృతి

మిగతా 2లో

## రేవంత్ రెడ్డి తర్వాత నేనే సీఎం!



ముఖ్యమంత్రి పదవిపై టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు

- రానున్న మూడేళ్లు రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉంటారు
- తర్వాత తాను సీఎం పదవికి ప్రయత్నిస్తానని ఆయన అన్నారు
- తొమ్మిదేళ్ల తర్వాత సీఎం కావాలనే లక్ష్యంతో పనిచేస్తున్నానని తెలిపారు

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

తెలంగాణ ముఖ్యమంత్రి పదవిపై చాలా మంది కాంగ్రెస్ నేతలకు ఆశ, ఆసక్తి ఉంది. కానీ అది ష్టానం నిర్ణయం వల్ల రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. ఇలా ఉండగా.. తాజాగా టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి తెలంగాణ ముఖ్యమంత్రి స్థానంపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఈ మూడేళ్లు రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉంటారని.. ఆయన దిగిపోయాక తాను సీఎం కావడానికి ప్రయత్నం చేస్తాను అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. అలానే వచ్చే తొమ్మిదేళ్ల తర్వాత సీఎం కావాలనే లక్ష్యంతోనే తాను పని చేస్తున్నాను అంటూ ఆసక్తికర వ్యాఖ్యలు చేవారు. అలానే బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితను టార్గెట్ చేస్తూ.. వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. ఫోన్ ట్యాపింగ్ అంశంపై కూడా జగ్గారెడ్డి స్పందించారు. ఆవివరాలు తాజాగా జగ్గారెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. 'వచ్చే ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీనే అధికారంలోకి రావాలనే లక్ష్యంతో రేవంత్ రెడ్డి పనిచేస్తున్నారు. రానున్న ఐదేళ్ల పాటు సీఎం కోసం ఇప్పటికే రేవంత్ తన అప్పీల్‌ను ప్రజల ముందు ఉంచారని' తెలిపారు. వచ్చే తొమ్మిదేళ్ల తర్వాత సీఎం కావాలనే టార్గెట్‌తోనే తాను పనిచేస్తున్నాను అని చెప్పుకొచ్చారు. ముఖ్యమంత్రిగా రేవంత్ దిగిపోయాక.. తాను సీఎం స్థానం కోసం ప్రయత్నిస్తాను అని చెప్పుకొచ్చారు. ఇందుకోసం ప్రజల దగ్గర అప్లికేషన్ పెడతాను అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు.



## హైదరాబాద్ మెట్రోకు నో ఛాన్స్!

- పుణెకు సై - హైదరాబాద్కు నై
- రెండో దశ మెట్రో విస్తరణ ప్రాజెక్టు ప్రతిపాదనల విస్మరణ
- కేంద్రమంత్రివర్గ సమావేశంలో చర్చకే రాని అంశం
- 8 నెలలు గడుస్తున్నా స్పందన మాత్రం కరవైంది

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

మహారాష్ట్రలోని పుణెలో మెట్రో రైలు విస్తరణ ప్రాజెక్టుకు ఆమోదం తెలిపిన కేంద్ర మంత్రివర్గం, హైదరాబాద్ మెట్రో రైలు రెండో దశ విస్తరణ ప్రతిపాదనలను మాత్రం పట్టించుకోలేదు. మహారాష్ట్ర సర్కారుతో కలిసి పుణె మెట్రో రెండో దశను చేపట్టేందుకు కేంద్రం పచ్చజెండా ఊపగా, హైదరాబాద్ మెట్రో రెండో దశ 'ఏ' భాగానికి సంబంధించిన డీపీఆర్ను కేంద్రానికి సమర్పించి 8 నెలలు గడుస్తున్నా స్పందన మాత్రం కరవైంది. ఈ ప్రాజెక్టుకు అనుమతి ఇవ్వాలని కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం పలుమార్లు

మిగతా 2లో

## తెలంగాణలో మూడు రోజుల పాటు వర్షాలు

- వాయువ్య బంగాళా ఖాతంలో అల్పపీడనం
- మూడు రోజులు ఉరుములు మెరుపులు
- మోస్తరు వర్షాలు కురుస్తాయన్న హైదరాబాద్ వాతావరణ కేంద్రం
- వెస్ట్ బెంగాల్ జార్ఖండ్ ,ఛత్తీస్గఢ్ ల మీదుగా కదిలే అవకాశం




**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

ఉపరితల ఆవర్తనం ప్రభావంతో వాయువ్య బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడినట్లు హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. ఇది పశ్చిమ వాయువ్య దిశలో కదిలి ఉత్తర ఒడిస్సా దాని సమీపంలోని

మిగతా 2లో

## పిల్లల వరకు చేరుతున్న డ్రగ్స్

చాక్లెట్లు, బిస్కట్ల రూపంలో సరఫరా

ఆందోళన వ్యక్తం చేసిన మంత్రి సీతక్క



**విశాలభారతి, ములుగు:**

తెలంగాణలో డ్రగ్స్ వ్యసనం రోజురోజుకూ పెరిగిపోతున్న నేపథ్యంలో, నేషనల్ ఆంటీ డ్రగ్స్ డే సందర్భంగా అవగాహన కార్యక్రమాన్ని జిల్లా పోలీస్ శాఖ చేపట్టింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి సీతక్క కీలక

మిగతా 2లో

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
శుక్రవారం
27.06.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com
vishalabharathi Telugu Daily
GENERAL NEWS


# సర్కార్ నిర్లక్ష్యం వల్లే డేంజర్‌లో జూరాల ప్రాజెక్ట్

మొదటి పేజీ తరువాయి

పెరుగుతున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి, మంత్రులు ఇప్పటికైనా మొద్దునిద్ర వీడాలని హితవు పలికారు. ఇప్పటికే ఈ ప్రభుత్వ అసమర్థత వల్ల ఎస్ఎల్‌బీసీ టన్నెల్ కుప్పకూలి ఎనిమిది మంది నిండు ప్రాణాలు గాలిలో కలిసిపోయాయని.. పెద్దవాగుకు గండిపడి 16 గ్రామాలు ముంపునకు గురయ్యాయని గుర్తు చేశారు. వట్టెం పంప్‌హౌస్ మునిగిపోయిందని.. సుంకిశాల రిటైనింగ్ వాల్ కుప్పకూలి వందల కోట్ల నష్టం వాటిల్లిందన్నారు. తాజాగా జూరాల 9వ నంబర్ గేట్ రోప్ తెగిపోవడంతోపాటు ఇతర గేట్ల రోప్‌లు బలహీనంగా ఉండడం ప్రాజెక్టును ప్రమాదంలోకి నెట్టిందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే దిగువ ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయడంతోపాటు, ఎగువ నుంచి పెరుగుతున్న ఇన్ ఫ్లో ను ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ పకడ్బందీగా వ్యవహరించాలని, జూరాల ప్రాజెక్టుకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలని 'ఎక్స్' పోస్ట్ ద్వారా సూచించారు.

# తెలంగాణ పీజీఈసెట్ ఫలితాలు విడుదల



**హైదరాబాద్:** కూకట్‌పల్లి జేఎన్‌టీయూహెచ్‌లో పీజీఈసెట్ ఫలితాలను ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ బాలకిష్ట రెడ్డి, వీసీ కిషన్ కుమార్ రెడ్డి, కన్వీనర్ అరుణ కుమారి విడుదల చేశారు. 25, 335 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా 22,983 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు. ఈ నెల 16 నుంచి 19 వరకు పరీక్షలు జరిగాయి. ఉత్తీర్ణత శాతం 90.72 శాతంగా నమోదైంది. ఆర్కిటెక్చర్ ప్లానింగ్ విభాగంలో తురియా దీక్షిత్, ఏరోస్పెస్ ఇంజినీరింగ్‌లో శివ చరణ్, బయో మెడికల్ ఇంజినీరింగ్‌లో హరిణి, బయో టెక్నాలజీలో తనుజా, సివిల్ ఇంజినీరింగ్‌లో వెంకటేష్, కెమికల్ ఇంజినీరింగ్‌లో అశుతోష్, కంప్యూటర్ సైన్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీలో షభిస్తా, ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్‌లో శివ ప్రసాద్ మొదటి ర్యాంకులు సాధించారు.

# తెలంగాణలో మూడు రోజుల పాటు వర్షాలు

మొదటి పేజీ తరువాయి

గ్యాంగ్టిక్ వెస్ట్ బెంగాల్ జార్ఖండ్ ,ఛత్తీస్గడ్ ల మీదుగా కదిలే అవకాశం ఉందని వెల్లడించింది. వాయువ్య అరేబియన్ సముద్ర తీర ప్రాంతం నుండి ద్రోని ఒకటి దక్షిణ గుజరాత్ మధ్యప్రదేశ్ ఛత్తీస్గడ్ల మీదుగా వాయువ్య బంగాళాఖాతంలోని అల్పపీడన ప్రాంతం వరకు సగటు సముద్ర మట్టం నుండి 1.5 అండ్ 7.6 కి మీ మధ్యలో ఏర్పడిందని తెలిపింది. అల్పపీడనం ప్రభావంతో రాష్ట్రంలో మూడు రోజులు ఉరుములు మెరుపులు ఈదురుగాలులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం పేర్కొంది. గంటకు 30 నుంచి 40 కిలో మీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని తెలిపింది. ఇవాళ ఆదిలాబాద్, కుమురంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు వెల్లడించింది. మిగతా జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందన్న వాతావరణ శాఖ మూడు రోజుల పాటు ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది.

# డ్రగ్స్‌పై యుద్ధం



మొదటి పేజీ తరువాయి

రాష్ట్రంగా హైదరాబాద్‌లోని శిల్పకళా వేదికలో అంతర్జాతీయ యాంటీ డ్రగ్, ఇల్లీగల్ ట్రాఫికింగ్ డే సందర్భంగా యాంటీ నార్కోటిక్స్ బ్యూరో ఆధ్వర్యంలో జరిగిన అవగాహన కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈగల్ వ్యవస్థ లోగోను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ యువత పోరాట పటిమను గుర్తుచేశారు. దేశంలో తెలంగాణ యువతకు ప్రత్యేక స్థానం ఉందని.. దేని మీద అయినా పోరాటం మొదలు పెడితే.. సాధించేవరకూ తెలంగాణ యువత నిద్రపోదని చెప్పారు. తెలంగాణ రాష్ట్ర సాధనే ఇందుకు నిదర్శనమని అన్నారు. అలాంటి యువత డ్రగ్స్‌కు బానిస కావడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. మార్చే దిశగా కీలక అడుగు వేసింది. రాష్ట్రంలో డ్రగ్స్ నియంత్రణకు పటిష్టమైన 'ఈగల్ వ్యవస్థ'ను ఏర్పాటు చేసింది. హైదరాబాద్‌లోని శిల్పకళా వేదికలో అంతర్జాతీయ యాంటీ డ్రగ్, ఇల్లీగల్ ట్రాఫికింగ్ డే సందర్భంగా యాంటీ నార్కోటిక్స్ బ్యూరో ఆధ్వర్యంలో జరిగిన అవగాహన కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈగల్ వ్యవస్థ లోగోను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ యువత పోరాట పటిమను గుర్తుచేశారు. దేశంలో తెలంగాణ యువతకు ప్రత్యేక స్థానం ఉందని.. దేని మీద అయినా పోరాటం మొదలు పెడితే.. సాధించేవరకూ తెలంగాణ యువత నిద్రపోదని చెప్పారు. తెలంగాణ రాష్ట్ర సాధనే ఇందుకు నిదర్శనమని అన్నారు. అలాంటి యువత డ్రగ్స్‌కు బానిస కావడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఇక నుంచి రాష్ట్రంలో డ్రగ్స్ అమ్మినా.. కొనుగోలు చేసినా కఠినంగా శిక్షిస్తామని సీఎం రేవంత్ హెచ్చరించారు.

నార్కోటిక్ బ్యూరోను ఇకపై 'ఈగల్'గా పిలుస్తామని.. ఎక్కడ గంజాయి కనిపించినా ఈ ఈగల్ పట్టుకుంటుందన్నారు. ఈ ప్రత్యేక టీంలో శిక్షణ పొందిన గద్దలు ఉంటాయని.. తెలంగాణ భూభాగాన్ని నిత్యం జల్లెడ పడతాయన్నారు. గంజాయిని గమనించినా.. డ్రగ్స్ ఆనవాళ్లను పరిశీలించినా.. క్షణంలోనే పట్టేస్తాయన్నారు. డ్రగ్స్ సరఫరాదారులపై, వినియోగదారులపై నిరంతరం నిఘా ఉంచుతామని ఇక నుంచి వారికి నిద్రలేని రాత్రులేనని అన్నారు. డ్రగ్స్ మహమ్మారిని రాష్ట్రం నుంచి సమూలంగా నిర్మూలిస్తామని స్పష్టం చేశారు. ఈగల్ వ్యవస్థ డ్రగ్స్ నెట్‌వర్క్‌లను పసిగట్టి.. వేగంగా చర్యలు తీసుకుంటుందని వివరించారు.

# సీఎం రేవంత్ రెడ్డి అవినీతి చక్రవర్తి

**హైదరాబాద్:** సీఎం రేవంత్ రెడ్డి అవినీతి చక్రవర్తి అని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వ అవినీతిపై త్వరలోనే పుస్తకం ప్రచురించి రాష్ట్రమంతా పంచుతామన్నారు. గురువారం తన నివాసంలో మీడియాతో మాట్లాడారు. గతంలో ఒక నాయకుడి కరప్షన్ పై పుస్తకం వేశారని.. రేవంత్ రెడ్డి.. అవినీతిలో చక్రవర్తి కాబట్టి ఆయన అవినీతిపై పుస్తకంలో సమగ్రంగా వివరిస్తామన్నారు. కేవలం 18 నెలల్లోనే రూ.2 లక్షల కోట్ల అప్పులు తెచ్చి కాంట్రాక్టర్లకు బిల్లులు ఇచ్చి రేవంత్ రెడ్డి కమిషన్లు మెక్కాడని ఆరోపించారు. కొత్తగా ఒక్క పథకం అమలు చేయకుండా, ఒక్క పింఛన్ మంజూరు చేయకుండా, పింఛన్లు పెంచకుండా, మహిళలకు నెలకు రూ.2,500 ఇవ్వకుండా అప్పు తెచ్చిన రూ.2 లక్షల కోట్లు ఏం చేశారని ప్రశ్నించారు. తెచ్చిన అప్పులపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ గారి పాలనలో క్రమశిక్షణతో లోన్లు రీ పేమెంట్ చేసి ఏ గ్రేడ్ రేటింగ్ లో ఉన్న తెలంగాణ రాష్ట్రంలో ఇరిగేషన్ ప్రాజెక్టుల కోసం రూరల్ ఎలక్ట్రిఫికేషన్ కార్పొరేషన్ (ఆర్ఈసీ) నుంచి తెచ్చిన లోన్లను రేవంత్ రెడ్డి ప్రభుత్వం సరైన సమయానికి తిరిగి చెల్లించడం లేదన్నారు. ఇన్ స్టాల్ మెంట్ల పేమెంట్ లో డిఫాల్ట్ స్టేజీకి రాష్ట్రాన్ని తీసుకువచ్చారని.. అందుకు ఆర్ఈసీ రాసిన లేఖనే సాక్షమని అన్నారు. తాను ఆధారాలు లేకుండా ఒక్క మాట మాట్లాడనని.. పూర్తి ఆధారాలతోనే ఈ విషయాలు బయట పెడుతున్నానని చెప్పారు. ముఖ్యమంత్రి మాటకు ముందు కేసీఆర్ గారి చేసిన అప్పులు తిరిగి చెల్లించడానికే అప్పులు చేస్తున్నామని చెప్తున్నారని.. ఆయన చెప్పేవన్ని శుద్ధ అబద్దాలని ఆర్ఈసీ లేఖతో తేలిపోయిందన్నారు. కేసీఆర్ గారు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో అత్యంత ఆర్థిక క్రమశిక్షణతో వ్యవహరించారని తెలిపారు. ప్రాజెక్టులు, ఇతర మౌలిక సదుపాయాల కోసం తెచ్చిన అప్పులను క్రమం తప్పకుండా రీ పేమెంట్ చేశారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్ఈసీకి చెల్లించాల్సిన రూ.1,320 కోట్లను ఈనెల 28వ తేదీలోపు చెల్లించాలని లేఖ రాసిందని.. సమయానికి రీపేమెంట్ చేయకపోతే దివాళాగా పరిగణించాల్సి వస్తుందని కూడా హెచ్చరించిందని అన్నారు.

# సేవాలాల్ సేన శిక్షణ తరగతులను విజయవంతం చేయండి

**దేవరుప్పుల, విశాలభారతి:**



తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా గిరిజనులకు రాజకీయ, సామాజిక చైతన్యం కల్పించేందుకు సేవాలాల్ సేన రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శిక్షణా తరగతులు నిర్వహించబడుతున్నాయి. ఈ క్రమంలో దేవరుప్పుల మండలం, ధరావత్ తండాలో శిక్షణ తరగతుల ప్రచార కరపత్రాన్ని ఆవిష్కరించారు.జిల్లా అధ్యక్షుడు ధరావత్ శంకర్ నాయక్ ఆదేశాల మేరకు మండల అధ్యక్షుడు కునసోత్ బిక్కు నాయక్, మండల ఆర్గనైజింగ్ సెక్రటరీ ధరావత్ స్వామి నాయక్ ఆధ్వర్యంలో ఆవిష్కరణ చేయడం జరిగింది. శిక్షణ తరగతుల ప్రచార కార్యక్రమంలో రేషన్ డీలర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కూనసోత్ లక్ష్మణ్ నాయక్ పాల్గొని మాట్లాడుతూ ఈ నెల 28, 29 తేదీలలో హైదరాబాద్ రామంతపూర్, ప్రగతి నగర్, డాన్ బాస్కో హాల్ లో నిర్వహించబోయే రెండు రోజుల రాష్ట్ర స్థాయి శిక్షణ తరగతులు గిరిజనుల మధ్య సామాజిక, రాజకీయ అవగాహన పెంచేందుకు ఉపయోగపడతాయని,ఈ తరగతులలో సామాజిక రాజకీయ మేధావులు, సమాజ పరివర్తకులు ప్రత్యేకంగా మార్గనిర్దేశనం చేస్తారని, శిక్షణలో సేవాలాల్ సేన ఆవిర్భావ నేపథ్యం, సిద్ధాంతాలు, ప్రజాస్వామ్య పరిరక్షణ, రాజ్యాంగ అవగాహన, ప్రస్తుత రాజకీయ పరిస్థితులు, ఓటు విలువపై చైతన్యం, బంజారాల సాంస్కృతిక జీవన శైలిపై లోతైన విశ్లేషణ, గిరిజనుల రాజకీయ చరిత్ర, సేవాలాల్ సేన ఉద్యమ లక్ష్యాలు, కార్యాచరణకు సంబంధించిన అంశాల పైన నిర్వహించ బోతున్నారని, రాష్ట్రవ్యాప్తంగా 33 జిల్లాల నుండి గిరిజన ప్రముఖులు, నాయకులు ఈ శిక్షణ కార్యక్రమానికి హాజరుకానుండగా, జనగామ జిల్లా నుండి అన్ని తండాల గిరిజనులు పాల్గొని శిక్షణ తరగతులను విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గేమా నాయక్, రామదాన్ అంబాజీ, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# జీరో గ్రావిటీకి అలవాటు పడుతున్నా..


**న్యూఢిల్లీ:** భారత వ్యోమగామి, గ్రూప్ కెప్టెన్ శుభాన్షు శుక్లా రోదసి ప్రయాణం విజయవంతంగా ప్రారంభమైంది. ఫ్లోరిడాలోని కెన్నెడీ స్పేస్ సెంటర్‌లో బుధవారం మధ్యాహ్నం 12.01 గంటలకు ప్రయోగించిన స్పేస్‌ఎక్స్‌కు చెందిన ఫాల్కన్-9 రాకెట్ నిప్పులు చిమ్ముతూ విజయవంతంగా రోదసిలోకి దూసుకెళ్లింది. ఈ సందర్భంగా అంతరిక్షం నుంచి శుభాన్షు ఓ సందేశం పంపారు. ఈ ప్రయాణంలో ప్రతిక్షణాన్ని ఆస్వాదిస్తున్నట్లు చెప్పారు. ప్రస్తుతం తాను జీరో గ్రావరిరటీకి అలవాటు పడుతున్నట్లు చెప్పారు. 'అందరికీ నమస్కారం.. తోటి వ్యోమగాములతో ఇక్కడ ఉండటం చాలా సంతోషంగా ఉంది. వావ్.. ఇది ఎంత అద్భుతమైన ప్రయాణం. ఈ ప్రయాణంలో ప్రతిక్షణాన్ని నిజంగా ఆస్వాదిస్తున్నాను. ఇప్పుడిప్పుడే నడవడం నేర్చుకునే చిన్నారిలా.. జీరో గ్రావిటీకి అలవాటు పడుతున్నాను. ఎలా కదలాలో, నన్ను నేను ఎలా నియంత్రించుకోవా, ఎలా తినాలో తెలుసుకుంటున్నా' అంటూ శుభాన్షు ఈ ప్రయాణంలో తన అనుభవాలను సందేశం ద్వారా పంచుకున్నారు. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలోకి వ్యోమగాములను పంపించి అక్కడ పలు ప్రయోగాలు చేయించడానికి అమెరికాకు చెందిన వాణిజ్య అంతరిక్ష సంస్థ 'యాక్సియం స్పేస్'.. నాసా, స్పేస్‌ఎక్స్, ఇస్రో, ఐరోపా అంతరిక్ష సంస్థ ఈఎస్ఏ భాగస్వామ్యంతో ఈ ప్రయోగాన్ని చేపట్టింది. దీర్ఘకాలంపాటు చేపట్టే రోదసి యాత్రల్లో వ్యోమగాముల శారీరక మార్పులపై ప్రధానంగా ఈ మిషన్‌లో రిసెర్చ్ చేయనున్నారు. రోదసి యాత్రల సమయంలో కండరాలు, గుండె, రక్తనాళాలు, రోగనిరోధక వ్యవస్థపై కలిగే ప్రభావం.. ఇలా 60కి పైగా శాస్త్రీయ ప్రయోగాలను చేయనున్నారు. యాక్సియం-4 మిషన్‌లో భాగంగా ఈ ప్రయోగాన్ని చేపట్టారు. ఈ ప్రయోగానికి భారత వ్యోమగామి శుభాన్షు పైలట్‌గా వ్యవహరిస్తున్నారు. 1984లో సోవియట్ యూనియన్‌కు చెందిన ఇంటర్‌కాస్మోస్ మిషన్ కింద సూయజ్ టీ-11 వ్యోమనౌకలో భారత వ్యోమగామి రాకేశ్‌శర్మ తొలిసారిగా అంతరిక్షంలోకి వెళ్లి ఎనిమిది రోజులపాటు ఉండి తిరిగి వచ్చారు. తాజా ప్రయోగంతో 41 ఏండ్ల తర్వాత రోదసిలోకి వెళ్తున్న రెండో భారతీయుడిగా శుభాన్షు రికార్డు సృష్టిస్తున్నారు. ఐఎస్ఎస్‌లోకి వెళ్తున్న తొలి భారతీయుడు కూడా ఇతనే.అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం(ఐఎస్-ఎస్)లోకి అడుగుపెట్టి శుభాన్షు శుక్లా చరిత్ర సృష్టించారు. అంతరిక్షంలోకి వెళ్లిన రెండో భారతీయుడిగా ఆయన ఘటన సాధించారు. ఆక్సియం-4 ఐఎస్ఎస్‌తో డాక్ అయింది. దాదాపు నెల రోజుల ఆలస్యం, అనేక వాయిదాల తర్వాత జూన్ 25న స్పేస్‌ఎక్స్ డ్రాగన్÷÷-లట్ ఆక్సియం-4 విజయవంతంగా అంతరిక్షంలోకి బయలుదేరింది.

# హైదరాబాద్ మెట్రోకు నో ఛాన్స్!

మొదటి పేజీ తరువాయి

కోరింది. అలాగే సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా ప్రధాని మోదీని పలుమార్లు కలిసి విన్నవించారు. ఇటీవల స్వయంగా సీఎం రేవంత్ రెడ్డినే గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల మంత్రిని కలిసి మెట్రో విస్తరణకు ఆమోదం తెలపాలని కోరారు. బుధవారం జరిగిన కేంద్రమంత్రి వర్గ సమావేశంలో హైదరాబాద్ మెట్రో రైలు అంశమే చర్చకు రాకపోవడంపై రాష్ట్ర ప్రభుత్వం అసంతృప్తి వ్యక్తం చేసింది. హైదరాబాద్ మెట్రో రెండో దశ మొదటి భాగంలో ఐదు కారిడార్లను ప్రతిపాదించారు. 76.4 కి.మీ. గానూ రూ.24,269 కోట్ల వ్యయం అవుతుందని అంచనా వేశారు. డీపీఆర్లను గతేడాది జులై 26న రాష్ట్ర మంత్రివర్గం ఆమోదించింది. నవంబరు 2న పరిపాలనాపరమైన అనుమతులు జారీ చేసింది. ఒక్కో కారిడార్ డీపీఆర్లతో పాటు హెచ్ఎండీఏ పరిధి వరకు సిద్ధం చేసిన కాంప్రహెన్సివ్ మొబిలిటీ ప్లాన్ ట్రాఫిక్ అధ్యయన నివేదిక, ప్రత్యామ్నాయ రవాణా ప్రణాళికలు, రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన పరిపాలనా అనుమతులను జత చేసి నవంబరు 4న కేంద్రానికి పంపారు.

ఈ ప్రాజెక్టు 8 లక్షల మంది ప్రయాణికులకు అత్యాధునిక, కాలుష్యరహిత రవాణా సేవలు అందుబాటులోకి వస్తాయని వివరించారు. ట్రాఫిక్ పెరుగుదల దృష్ట్యా మెట్రో విస్తరణ అత్యవసరమని చెప్పారు. రాష్ట్ర ప్రతిపాదన పరిశీలనలో ఉందని కేంద్రం ఇటీవల తెలిపింది. పుణె రెండో దశ పూర్తి అయితే 2027 నాటికి నిత్యం 96 వేల మంది



ప్రయాణికులు ప్రయాణికులు గమ్యస్థానాలకు చేరుతారని అంచనా వేశారు. ఈ ప్రయాణికుల సంఖ్య తక్కువే అయినా ఆ ప్రాజెక్టు కేంద్రం ఆమోదం తెలిపింది. అందుకు 8 రెట్ల మంది ప్రయాణించే హైదరాబాద్ మెట్రో విస్తరణను మాత్రం విస్మరించడం సరికాదని రాష్ట్ర ప్రభుత్వం పేర్కొంది. మెట్రో 2(ఏ) ప్రాజెక్టు మొత్తం వ్యయంలో 30 శాతం అంటే రూ.7,313 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం భరిస్తోందని, కేంద్రం తన వాటా 18 శాతం కింద రూ.4,230 కోట్లు భరించాలని చెప్పింది. మరో 48 శాతం రూ.11,693 కోట్లను జైకా(జపాన్ ఇంటర్నేషనల్ కో ఆపరేషన్ ఏజెన్సీ) వంటి సంస్థల నుంచి రుణాలు తీసుకునేందుకు అనుమతి ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం విజ్ఞప్తి చేసింది. ఇంకా మిగిలిన 4 శాతం పీపీపీ ద్వారా సమకూర్చుకునేలా ప్రాజెక్టును డిజైన్ చేశారు. ఇదిలా ఉండగా మెట్రో 2(బి)లోని మూడు కారిడార్లలో 86.1 కి.మీ. ప్రతిపాదనలకు సంబంధించి డీపీఆర్లను రాష్ట్ర ప్రభుత్వం శనివారమే కేంద్రానికి సమర్పించింది.

# పిల్లల వరకు చేరుతున్న డ్రగ్స్

మొదటి పేజీ తరువాయి

వ్యాఖ్యలు చేశారు. డ్రగ్స్ అనే వ్యాధి యువతను భయంకరంగా పీడిస్తోందని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. 'ఇది ఒకప్పుడు విదేశాల్లో మాత్రమే వినిపించే సమస్య. ఇప్పుడు మాత్రం స్కూళ్ల దాకా ప్రవేశించింది. చాక్లెట్లు, బిస్కెట్లు రూపంలో పిల్లలకు చేరుతోంది. ఇది అత్యంత భయంకరమైన పరిస్థితి,' అని సీతక్క అన్నారు. డ్రగ్స్‌ను వ్యాపారంగా మార్చిన కొంతమంది, లాభాల కోసం సమాజాన్ని మత్తులోకి లాగుతున్నారన్నారు. డ్రగ్స్‌కు బానిసలైన విద్యార్థులు, యువత తమ జీవితాలను నాశనం చేసుకుంటూ తల్లిదండ్రులకు బాధను మిగులుస్తున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. 'ఇలాంటి వారిని సొసైటీ కూడా తిరస్కరించే అవకాశం ఉంది. ఇది కేవలం వారి జీవితమే కాదు ? సమాజానికే ప్రమాదం' అని పేర్కొన్నారు. మత్తు పదార్థాల వాడకం మూలంగా చిన్నారులపై అత్యాచారాలు, వృద్ధులు ఆడపిల్లలపై రేపులు, హత్యలు వంటి దారుణాలు జరుగుతున్నాయని మంత్రి సీతక్క స్పష్టం చేశారు. 'ఇది నేరం మాత్రమే కాదు, మానవత్వాన్ని మరిచే స్థితి,' అని అన్నారు. ప్రభుత్వం డ్రగ్స్ నిర్మూలనకు కట్టుబడి ఉన్నదని పేర్కొంటూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్రాన్ని డ్రగ్స్ రహితంగా మార్చాలనే లక్ష్యంతో కార్యక్రమాలు జరుగుతున్నాయని చెప్పారు. 'ప్రతి ఒక్కరూ బాధ్యతగా మత్తుపదార్థాలను తిరస్కరించి, డ్రగ్స్ నిర్మూలన కోసం కృషి చేయాలి' అంటూ ఆమె విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆమె పోలీస్ శాఖకు, కార్యక్రమ నిర్వాహకులకు ధన్యవాదాలు తెలిపారు. డ్రగ్స్ వంటి ముప్పుల నుంచి సమాజాన్ని రక్షించాలంటే, ప్రభుత్వం మాత్రమే కాదు, ప్రతి పౌరుడి భాగస్వామ్యం అవసరమని అన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
శుక్రవారం
27.06.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com


## మొక్కలు నాటిన బిజెపి నేతలు

**సికింద్రాబాద్, విశాలభారతి:**

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపు మేరకు సికింద్రాబాద్ అసెంబ్లీ లోని బౌధనగర్ డివిజన్ -67 బూత్ లో మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమం లో కంటెస్టెడ్ కార్పొరేటర్ మేకల కీర్తిహర్షకిరణ్, భిక్షపతి, హన్మంతు ముదిరాజ్, నారాయణ,నాగారాణి , మౌనిక రెడ్డి, వసంత,దేవేందర్, సుమలత, ఆనంద్,సతీష్ తదితరులు పాల్గొన్నారు.





## ప్రమోషన్ పై వెళ్లిన అధికారులకు ఘనంగా వీడ్కోలు

**రాజేంద్రనగర్, విశాలభారతి:**

ప్రమోషన్ పై వెళ్లిన అధికారులకు ఘనంగా వీడ్కోలు పలికారు. బండ్లగూడ జాగీర్ నగర పాలక సంస్థ లో మేనేజర్ గా పని చేసిన మంజులత, రెవెన్యూ అధికారి నసీర్ కు ప్రమోషన్ రావడం తో వారు బదిలీపై వెళ్లారు. ఈ నేపథ్యంలో బీజేఎంసీ అధికారులు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. దింతోపాటు బండ్లగూడ జాగీర్ నగర పాలక సంస్థ లో అసిస్టెంట్ మునిసిపల్ కమీషనర్ గా బాధ్యతలు స్వీకరించిన చంద్రశేఖర్ రెడ్డికి ఘనంగా ఆహ్వానం తెలిపారు. ఈ సమావేశంలో ప్రత్యేక అధికారి పి. శ్రీధర్, తెలంగాణ ము.న్సిపల్ కమిషనర్స్ అసోషియేషన్ ప్రెసిడెంట్ కృష్ణ మోహన్ రెడ్డి, బీజేఎంసీ కమీషనర్ బి. శరత్ చంద్ర, మణికొండ మున్సిపల్ కమిషనర్ ప్రదీప్ కుమార్, బండ్లగూడ మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి





### డ్రగ్స్ వాడే వారిని తరిమికొట్టాలి

### యువత ఉపాధి కోసం ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలు

### రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమటోగ్రాఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

### జిల్లా పోలీసు శాఖ, సంక్షేమ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా ర్యాలీ

### ర్యాలీని ప్రారంభించిన మంత్రి కోమటిరెడ్డి

**నల్లగొండ, విశాలభారతి:**

భవిష్యత్తు బాగుండాలంటే మాదకద్రవ్యాల జోలికి వెళ్లవద్దని రాష్ట్ర రోడ్లు భవనాలు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి విద్యార్థులకు సూచించారు. గురువారం ఆయన నల్గొండ జిల్లా కేంద్రంలో జిల్లా పోలీస్ యంత్రాంగం, సంక్షేమ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో చేపట్టిన మాదక ద్రవ్యాల వ్యతిరేక వారోత్సవంలో భాగంగా ఎన్ జి కళాశాల నుండి క్లాక్ టవర్ వరకు నిర్వహించిన ర్యాలీని ఆయన ఎన్ జి కళాశాల వద్ద జెండా ఊపి ప్రారంభించారు. ర్యాలీ క్లాక్ టవర్ చేరుకున్న అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ కరోనా తర్వాత డ్రగ్స్ వాడకం పెరిగిందని, స్టూడెంట్స్ డ్రగ్స్ కు బానిసలుగా మారుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణలో డ్రగ్స్ అన్నదే ఉండరాదని, విద్యార్థుల కోసం స్కిల్ యూనివర్సిటీ కట్టిస్తున్నామని ,ఇందులో భాగంగా నల్గొండలో 34 కోట్లతో స్కిల్ సెంటర్ కట్టిస్తున్నామన్నారు. త్వరలోనే సిఎం స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ను ప్రారంభిస్తామని వెల్లడించారు. డ్రగ్స్ వాడే వారిని తరిమి కొట్టాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, ఆదనపు ఎస్పీ రమేష్, డీఈఓ బిక్షపతి,నల్లగొండ డిఎస్పి శివరాంరెడ్డి, డి.డబ్ల్యుఓ కృష్ణవేణి, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరీ రమేష్, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, నల్గొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి వంగూరీ లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.



## బేకరీ ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఇన్స్పెక్టర్, కార్పొరేటర్ కళ్లెం

**పెద్ద అంబర్పేట్, విశాలభారతి:**

హయత్ నగర్ డివిజన్ లోని అనుమగల్ సాయి కాలని నందు నూతనంగా ఏర్పాటు చేసిన మగుం బేకర్స్ కేక్స్ ప్రారంభోత్సవ కార్యక్రమం లో ముఖ్య అతిథులుగా స్థానిక కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి, హయత్ నగర్ ఇన్స్పెక్టర్ నాగరాజ్ గౌడ్ లు పాల్గొని ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా నావజీవన్ రెడ్డి బేకరీ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలుపుతూ బేకరీ పరిసరాల్లో పరిశుభ్రత పాటిస్తూ కస్టమర్లకు నాణ్యమైన సేవలను అందించాలని తెలిపారు, ఈ కార్యక్రమంలో బిజెపి మల్కాజ్గిరి పార్లమెంటు జాయింట్ కన్వీనర్ బండారి భాస్కర్, హయత్ నగర్ డివిజన్ బిజెపి అధ్యక్షులు గంగాని శీను, బిజెపి నాయకులు శ్రీకాంత్ అరుణ్ బీజేవైఎం అధ్యక్షులు బ్రెయిన్ తో పాటు స్థానికకాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## వాకిటి శ్రీహరిని కలిసిన డాక్టర్ చంటి ముదిరాజ్



**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:**

నూతన మంత్రిగా ఇటీవల ప్రమాణస్వీకారం చేసిన పశుసంవర్ధక, మత్స్య, క్రీడలు, యువజన శాఖ మంత్రి వాకిటి శ్రీహరి ని డాక్టర్ చంటి ముదిరాజ్ సమాచార హక్కు చట్టం సాధన కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఇటీవల పదవి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా గురువారం హైదరాబాద్ బంజారా హిల్స్ మినిస్టర్ క్వార్టర్స్ లోనీ మంత్రి నివాసంలో ఆయనను కలిసి పూల మొక్క అందించి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా సమాచార హక్కు చట్టం సాధన కమిటీ సభ్యులందరినీ మంత్రి ఆప్యాయంగా, సాదరంగా ఆహ్వానించి సభ్యులను శాలువలతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సామాజిక న్యాయాన్ని అమలు చేస్తూ అన్ని వర్గాలకు ప్రాధాన్యత కల్పిస్తు,అన్ని వర్గాల సమస్యలు,ఆర్థికాభివృద్ధి, రాజకీయ అవకాశాలకు కృషి చేస్తా అన్నారు. రాబోయే రోజుల్లో రాష్ట్ర అభివృద్ధి ధ్యేయంగా ముందుకు సాగుతామన్నరు. ఈ కార్యక్రమంలో సమాచార హక్కు చట్టం సాధన కమిటీ రాష్ట్ర అధ్యక్షురాలు సూర స్రవంతి, ప్రధాన కార్యదర్శి మల్లం వెంకటేశం, రాష్ట్ర ఉపాధ్యక్షులు గోపీనాథ్ కట్టెకోల, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి యారా కార్తీక్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు మల్లం శ్రీనివాస్, ముచ్చర్ల మల్లేష్, పందుల రాజు తదితరులు పాల్గొన్నారు.



### యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

### తొర్రూరు డిఎస్పి కృష్ణ కిషోర్

**తొర్రూరు, విశాలభారతి:**

యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని తొర్రూరు డిఎస్పి కృష్ణ కిషోర్ అన్నారు. ప్రపంచ డ్రగ్స్ వ్యతిరేక దినోత్సవం సందర్భంగా పోలీస్ శాఖ, చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం ల ఆధ్వర్యంలో తొర్రూరు డివిజన్ కేంద్రంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల నుంచి బస్టాండ్ వరకు పాఠశాలల విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. మాదక ద్రవ్యాల వాడకం వల్ల కలిగే అనర్థాల గురించి డీఎస్పీ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదవ ద్రవ్యాల వాడకంతో మానసిక, శారీరక అనారోగ్య సమస్యలు తలెత్తి ప్రాణహాని జరిగే అవకాశముందన్నారు. మాదకద్రవ్యాల రహిత సమాజం కోసం అందరూ కృషి చేయాలన్నారు. యువత మత్తు పదార్థాలు పొగాకు, గంజాయి, హెరాయిన్, కొకైన్ వంటి మత్తు పదార్థాలకు బానిసలు కావద్దన్నారు. వీటి వినియోగం వల్ల ఉజ్వల భవిష్య త్ చిన్నాభిన్నం కావడంతో పాటు సమాజంలో అభాసుపాలు అవుతారన్నారు. అలాగే మత్తుపదార్థాల వినియోగం, అక్రమ రవాణాకు దూరంగా ఉండాలని సూచించారు. మత్తుపదార్థాల నిర్మూలన ప్రతీ ఒక్కరి బాధ్యత అని, ఎవరైనా మత్తు పదార్థాలు వాడితే 100, 1908 నెంబర్లకు సమాచారం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాస్,చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం జిల్లా అధ్యక్షులు దొనికెన కుమారస్వామి,సిఐ గణేష్, ఎస్సైలు ఉపేందర్, రాంజీ నాయక్, రమేష్, క్రాంతి కుమార్, పోలీస్ సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.



## ఇంద్రమ్మ ఇల్లుకు భూమి పూజ

### సుర్వి నరసింహ గౌడ్ పట్టణ అధ్యక్షులు

**మునుగోడు, విశాలభారతి:**

పట్టణ కేంద్రంలోని తాళ్ళసింగారంలో ఉన్న 1వ వార్డులో మునుగోడు స్థానిక శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో స్థానికులు జంపాల కవిత కృష్ణ కు మంజూరైన ఇందిరమ్మ ఇల్లు భూమిపూజ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు సర్వే నరసింహ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే ప్రజా ప్రభుత్వమని ప్రతి పేదోడి ఇంటి కల నెరవేర్చడమే రేవంత్ రెడ్డి ప్రభుత్వ ధ్యేయమని ఆయన అన్నారు. భవిష్యత్తులో హర్హులందరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయిత అని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాళ్ల సింగారం గ్రామ శాఖ అధ్యక్షులు దొనకొండ కృష్ణ, ప్రధాన కార్యదర్శి మట్టపల్లి శ్రీశైలం, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎస్సీ సెల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఊదరి నరసింహ, మాజీ ఎంపిటిసి మాందారి మార్క్ సరిపల్లి మారయ్య, చుక్క నరసింహ, సరిపల్లి నరసింహ, స్వామి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంట్ ఎప్పటికీ సుప్రీం కాదు

భారత్‌లో రాజ్యాంగమే అత్యున్నతమైందని.. ప్రజాస్వామ్యంలోని మూడు విభాగాలు దాని కిందే పనిచేస్తాయని సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బి.ఆర్.గవాయ్ వ్యాఖ్యానించారు. అందరూ అనుకుంటున్నట్లు లేదా భావిస్తున్నట్లు పార్లమెంట్ సుప్రీం కాదన్నారు. ప్రజాస్వామ్యం ఛత్రం కింద పార్లమెంట్ ఒకటని అభిప్రాయపడ్డారు. బేసిక్ స్ట్రక్చర్ డాక్ట్రిన్‌పై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును ఉద్దేశించి మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. రాజ్యాంగాన్ని సవరించేందుకు పార్లమెంట్‌కు అధికారాలు ఉన్నాయి. కానీ, రాజ్యాంగం ప్రాథమిక రూపాన్ని మాత్రం అది మార్చలేదన్నారు.




## డ్రగ్స్ కు దూరంగా ఉండాలి

### శంషాబాద్ డీసీపీ రాజేష్

**రాజేంద్రనగర్, విశాలభారతి:**

యువత డ్రగ్స్ కు దూరంగా ఉండి బంగారు భవిష్యత్తును నిర్మించుకోవాలని శంషాబాద్ డిసిపి రాజేష్ పిలుపునిచ్చారు. గురువారం శంషాబాద్ లో అంతర్జాతీయ యాంటీ డ్రగ్స్ దినోత్సవం నాలుగు ప్రజల విద్యార్థులతో కలిసి పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డ్రగ్స్ మహమ్మారి బారిన పడితే జీవితాలు నాశనం అయిపోతాయని సూచించారు. విద్యార్థులు క్రమశిక్షణగా ఉండి ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ, ఏసిపి, ఆర్ జిఐఏ ఇన్స్పెక్టర్ బాలరాజు, పోలీసు సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విద్యకు పట్టాభిషేకం చేద్దాం

### ఎం.యస్ కృష్ణమూర్తి ఎంఇఓ

**చౌటుప్పల్, విశాలభారతి:**



జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల చౌటుప్పలలో 19 78 -79 ఎస్ఎస్సి బ్యాచ్ పూర్వ విద్యార్థులు 2024-25 విద్యా సంవత్సరంలో అత్యద్భుత ప్రతిభను పదవ మరియు తొమ్మిదవ తరగతిలో ప్రదర్శించిన విద్యార్థులకు విద్యా, వికాస పురస్కారాలతో పాటు నగదు పురస్కారం ను ఆంగ్ల భాష విద్వాంసులు మరియు విశ్రాంత మండల విద్యాశాఖ అధికారి ఎం.ఎస్. కృష్ణమూర్తి చేతుల మీదుగా అందజేయడం జరిగినది. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన కృష్ణమూర్తి మాట్లాడుతూ విద్యార్థులు వినయ,వివేక, వికాసంతో విద్యనభ్యసించి సౌశీల్యమును పెంపొందించుకోవాలని అన్నారు. ప్రభుత్వ విద్యకు పట్టాభిషేకం చేయడం కొరకు పిల్లల తలిదండ్రులు మరియు సేవా దృక్పథం కలిగిన పూర్వ విద్యార్థులు కృషి చేయాలని అన్నారు. జ్ఞానము వెనుక పరిగెత్తితే విజయం తనంతట తాను మీ దరి చేరుతుందని విద్యార్థులకు మార్గదర్శనం చేశారు. ఈ విద్యా వికాస పురస్కార ప్రధానోత్సవ కార్యక్రమనకు పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు కర్నే శివకుమార్ సభాధ్యక్షత వహించారు. ఈ సభలో శివకుమార్ మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా అత్యుత్తమ విద్యను అందించడానికి కృషి చేస్తున్నామని,అదేవిధంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుటకు డిజిటల్ విద్యా విధానములో విద్య ను విద్యార్థులకు అందిస్తున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు కళ్లెం అంజిరెడ్డి,కర్నాటి సత్యనారాయణ గౌడ్,చింతల కరుణాకర్ రెడ్డి,బొబ్బిల్ల వెంకటేశ్వర కుమార్,అంబటి ప్రమీల, లలిత, దొమ్మాటి యాదగిరి రెడ్డి పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
శుక్రవారం
27.06.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com
4
vishalabharathi Telugu Daily
GENERAL NEWS

## మద్యం మత్తులో కారుతో బీభత్సం

### రెండు కార్లు, బస్సును కొన్న కారు



**రాజేంద్రనగర్, విశాలభారతి:** అత్తాపూర్ లో ఓ కారు బీభత్సం సృష్టించింది. రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అత్తాపూర్ ఈశ్వర్ థియేటర్ సమీపంలో ఈ ఘటన గురువారం సాయంత్రం జరిగింది. వివరాలు.. అతివేగంగా వచ్చిన కారు రెండు కార్లు, ఒక బస్ ను ఢీ కొట్టి అనంతరం డివైడర్ కు ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో ముగ్గురికి స్వల్ప గాయాలు అయ్యాయి. దింతో ఆగ్రహానికి గురైన స్థానికులు కారు డ్రైవర్ ని పట్టుకొని చితకబాది పోలీసులకు అప్పగించారు. ప్రమాదనికి కారణమైన కారులో డ్రైవర్తోపాటు మరో వ్యక్తి కూడా మద్యం సేవించి ఉన్నట్లు సమాచారం. రాజేంద్రనగర్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.



## ప్రతి ఒక్కరూ డ్రగ్స్ రహిత సమాజం కోసం పాటుపడాలి

### మధుసూదన్ రెడ్డి ఏసిపి

### మత్తు పదార్థాల అలవాటు ప్రాణానికి చేటు మన్మధ కుమార్ సిఐ

**చౌటుప్పల్, విశాలభారతి:**

పట్టణ కేంద్రాల్లోని ఇంటర్నేషనల్ ఆంటీ డ్రగ్స్ డే సందర్భంగా చౌటుప్పల్ ఏసిపి మధుసూదన్ రెడ్డి మరియు చౌటుప్పల్ సీఐ మన్మధ కుమార్ స్థానిక పాఠశాల విద్యార్థులతో కలిసి ప్లకార్డులు ప్రదర్శిస్తూ ర్యాలీ నిర్వహించడం జరిగింది. తదనంతరం ఏసిపి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ డ్రగ్స్ రహిత సమాజం కోసం పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. యువకులు విద్యార్థులు చెడు వ్యసనాలకు అలవాటు పడి వారి భవిష్యత్తును పాడు చేసుకోకూడదని ఆయన అన్నారు. తల్లిదండ్రులు కూడా పిల్లల నడవడికను ఓ కంట కనిపెడుతుండాలని తెలిపారు. తదనంతరం సిఐ మన్మధ కుమార్ మాట్లాడుతూ మత్తు పదార్థాల అలవాటు ప్రాణానికి చేటు అని తెలిపారు. యువకులు చెడు వ్యసనాలపై అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ ఎస్ఐలు యాదగిరి, కృష్ణ సిబ్బంది మరియు పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## ఎలక్ట్రిసిటీ ట్రాన్స్ఫార్మర్ల కొరకు వినతి

**చౌటుప్పల్, విశాలభారతి:**

పట్టణ కేంద్రంలోని 14 వ వార్డులో కరెంటు లో వోల్టేజ్ సమస్య తీవ్ర స్థాయిలో ఉన్నందున దానికి సంబంధించి మూడు కొత్త ట్రాన్స్ఫార్మర్లు అవసరం ఉండడంతో చౌటుప్పల్ పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు సందగల్ల సతీష్ గౌడ్ స్థానిక ఏ ఈ కి మూడు ట్రాన్స్ఫార్మర్లు మంజూరు చేయాలంటూ వినతి పత్రం ఇవ్వడం జరిగింది. దానికి వారు సానుకూలంగా స్పందించారని ఒక ప్రకటనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు సుధాకర్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇండ్లను అర్హులైన నిరుపేదలకే ఇవ్వాలి

### జనగామ జిల్లా బిఆర్ఎస్ నాయకులు పల్లా సుందర్ రాంరెడ్డి

**దేవరుప్పుల, విశాలభారతి:**

మండలకేంద్రంలో ఇందిరమ్మ కమిటీలను రద్దు చేయాలని ఎంపీడీఓ లక్ష్మీ నారాయణకు వినతి పత్రం అందజేసిన బిఆర్ఎస్ జిల్లా నాయకుడు పల్లా సుందర్ రాంరెడ్డి,మండల అధ్యక్షుడు తీగల దయాకర్ గౌడ్. ఈ సందర్భంగా వాళ్లు మాట్లాడుతూ నిరుపేదలకే ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని,గ్రామసభలో అర్హులైన లబ్దిదారులను ఎంపిక చేయాలని, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకే ఇందిరమ్మ ఇండ్లు ఇస్తున్నారని,ఇందిరమ్మ ఇండ్ల కమిటీని రద్దుచేసి అర్హులైన నిరుపేదలకే ఇండ్లు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ మాజీ అధ్యక్షుడు బస్వ మల్లేశ్, యువజన నాయకులు వంగ అర్జున్, నియోజక వర్గ యూత్ అధ్యక్షుడు గడ్డం రాజు, మండల కార్యదర్శి చింత రవి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావత్ రాంసింగ్, మండల యూత్ అధ్యక్షుడు బానోత్ నవీన్ నాయక్, మండల,గ్రామ నాయకులు పాల్గొన్నారు.



## స్థానిక సంస్థల ఎన్నికల గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

**తొర్రూరు, విశాలభారతి:**

బిఆర్ఎస్,కాంగ్రెస్ పార్టీల నాయకులు,మహిళా కార్యకర్తలు భారతీయ జనతా పార్టీలో భారీగా చేరికలు జరిగాయి. తొర్రూరు అర్బన్ మండల శాఖ ఆధ్వర్యంలో బిజెపి అర్బన్ మండల అధ్యక్షుడు పైండ్ల రాజేష్ ఆధ్వర్యంలో తొర్రూర్ మున్సిపాలిటీలో గల సాయి నగర్ కాలనీలో బాలాజీ సేవా సంస్థ వ్యవస్థాపకుడు నరకుట్టి సంతోష్ మరియు సాయి నగర్ కాలనీ టిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ నాయకులు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలకుర్తి అసెంబ్లీ ఇంచార్జ లేగా రామ్ మోహన్ రెడ్డి సమక్షంలో మాట్లాడుతూ.. స్థానిక సంస్థల ఎన్నికల గెలుపే లక్ష్యంగా పనిచేయాలని కాంగ్రెస్ ఇచ్చిన హామీలను గంగలో తొక్కిందని నరేంద్ర మోడీ పరిపాలనలోనే ప్రజలకి అభివృద్ధి ఫలాలు చేరుతారని కొనియాడారు ఈ యొక్క కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు గాదె రాంబాబు,బిజెపి అసెంబ్లీ కన్వీనర్ పూసాల శ్రీమన్,జిల్లా కార్యదర్శి మాజీ కౌన్సిలర్ కొలుపుల శంకర్, రాష్ట్ర కౌన్సిలింగ్ నెంబర్ రచ్చ కుమార్,జిల్లా కౌన్సిలింగ్ నెంబర్ పల్లెకుమార్,తొర్రూర్ రూరల్ అధ్యక్షుడు గట్టు రాంబాబు,సీనియర్ నాయకులు మంగళపల్లి యాకన్న,రాయపురం రాజ్ కుమార్,నరకుట్టి చలపతి రాజు,గంధం రాజు,తూర్పాటి సాయి ముఖేష్,సిహెచ్ విజయ్ కుమార్,తూర్పాటి సారయ్య,బాలాజీ సంస్థ వ్యవస్థాపకులు నరుకుటి సంతోష్ సతీష్ సాయి గణేష్ తూర్పాటి సాంబ తోపాటి రవళి వెంకటమ్మ కోటేష్ పద్మ సుశాంత్ జానకి రామయ్య సరిత తూర్పాటి సంధ్య తదితరులు పార్టీలో చేరారు.

## మాదకద్రవ్యాలు వ్యతిరేక, నిర్మూలన ర్యాలీ






**మేడిపల్లి, విశాలభారతి:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మాదకద్రవ్యాల వ్యతిరేక మరియు నిర్మూలన అవగాహన వారోత్సవాలు-2025 ముగింపు లో భాగంగా గురువారం మేడిపల్లి పోలీసుల ఆధ్వర్యంలో నల్ల మల్లారెడ్డి ఇంజనీరింగ్ కళాశాల మరియు స్కూలు విద్యార్థినీ ,విద్యార్థులతో కొర్రముల చౌరస్తా, నారపల్లి నుండి వరంగల్ జాతీయ రహదారి మీదుగా దివ్య నగర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులతో డ్రగ్ మహమ్మారిని తరిమికొట్టాలని, మత్తు పదార్థాల జోలికి విద్యార్థులు వెళ్లకూడదని, తెలంగాణ రాష్ట్రం నినాదం లో భాగంగా డ్రగ్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని, భాగస్వాములు కావాలని ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ గోవిందరెడ్డి మాట్లాడుతూ మాదక ద్రవ్యాల వినియోగం కరోనా వైరస్ కంటే అత్యంత భయంకరమైనదని అన్నారు. డ్రగ్స్ వినియోగం సమాజంలో అతి పెద్ద సమస్యగా మారిందని, ముఖ్యంగా యువత వాటి బారిన పడకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. చెడు స్నేహాల వలన మత్తు పదార్థాలకు అలవాటు పడుతున్న యువత తమ భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని పేర్కొన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తనను నిశితంగా పరిశీలిస్తుండాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిఐ బాలస్వామి , ఎస్ ఐఎస్, సిబ్బంది ,నల్ల మల్లా రెడ్డి కాలేజీ డైరెక్టర్ దివ్య మేడం మరియు విద్యార్థిని విద్యార్థులు దాదాపు 1000 మంది పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాల వ్యతిరేక ప్రతిజ్ఞ

### హయత్ నగర్ ఇన్స్పెక్టర్ నాగరాజు గౌడ్

### అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం

### హయత్ నగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో నిర్వహణ

**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:**




యువత మాదక ద్రవ్యాలకు, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని హయత్ నగర్ ఇన్స్పెక్టర్ నాగరాజుగౌడ్ అన్నారు. ప్రపంచ డ్రగ్స్ వ్యతిరేక దినోత్సవం సందర్భంగా హయత్నగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హయత్ నగర్ ఇన్స్పెక్టర్ నాగరాజుగౌడ్ పాల్గొనడం జరిగింది. వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ. విద్యార్థిని విద్యార్థులకు అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. మాదక ద్రవ్యాల వాడకం వల్ల కలిగే అనర్థాల గురించి ఇన్స్పెక్టర్ అవగాహన కల్పించారు. మాదవ ద్రవ్యాల వాడకంతో మానసిక, శారీరక అనారోగ్య సమస్యలు తలెత్తి ప్రాణహాని జరిగే అవకాశముందన్నారు. మాదకద్రవ్యాల రహిత సమాజం కోసం అందరూ కృషి చేయాలన్నారు. యువత మత్తు పదార్థాలు పొగాకు, గంజాయి, హెరాయిన్, కొకైన్ వంటి మత్తు పదార్థాలకు బానిసలు కావద్దన్నారు. వీటి వినియోగం వల్ల ఉజ్వల భవిష్య త్ చిన్నాభిన్నం కావడంతో పాటు సమాజంలో అభాసుపాలు అవుతారన్నారు. అలాగే మత్తుపదార్థాల వినియోగం, అక్రమ రవాణాకు దూరంగా ఉండాలని సూచించారు. మత్తుపదార్థాల నిర్మూలన ప్రతీ ఒక్కరి బాధ్యత అని అన్నారు, ఎవరైనా మత్తు పదార్థాలు వాడితే స్థానిక పోలీస్ స్టేషన్ కు లేదా 100, 1908 నెంబర్లకు సమాచారం ఇవ్వాలన్నారు,ఈ కార్యక్రమంలో హయత్ నగర్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ అధ్యాపక బృందం విద్యార్థిని విద్యార్థులు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రూ. 200 కోట్లతో ఎల్బీనగర్లో అభివృద్ధి పనులు చేశాం

### టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్

**ఎల్బీనగర్, విశాలభారతి:**



కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎల్బీనగర్ నియోజకవర్గంలో రూ. 200 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు టిపిసిసి ప్రచార కమిటీ చైర్మ న్, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ విమర్శించారు. వనస్థలిపురం డివిజన్ వనస్థలిహిల్స్ కాలనీలో మల్రెడ్డి రాంరెడ్డి తో కలిసి పర్యటించారు. కాలనీలో పర్యటించి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కాలనీలో ఏర్పాటుచేసిన సమావేశంలో మధుయాష్కి మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజల సమస్యలు పరిష్కరించడంలో ప్రజలకు మౌలిక వసతులు కల్పించడంలో సుధీర్ రెడ్డి విఫలమయ్యారని పేర్కొన్నారు. సుధీర్ రెడ్డి ఎల్బీనగర్లో చెరువులు, కుంటలను కబ్జాలు చేసి వేలకోట్లకు ఎదిగాడని, ప్రజా సమస్యలను మాత్రం పట్టించుకోలేదని విమర్శించారు. తమ కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో జిహెచ్ఎంసిలో అభివృద్ధి పనులు సాఫీగా సాగుతున్నాయని, ప్రజలకు ఎక్కడ మౌలిక వసతులు అవసరమో అక్కడ నిధులు ఖర్చు చేస్తున్నట్లు వివరించారు. గత ప్రభుత్వం జిహెచ్ఎంసి నిధులన్నీ కాలేశ్వరం లాంటి ప్రాజెక్టులకు మళ్ళించారని పేర్కొన్నారు. జీవో 118 పేరిట ప్రజలను ఎలా మోసం చేసి ఓట్లు వేయించుకున్నారో ఇప్పుడు ప్రజలకు అర్థమైందని పేర్కొన్నారు. ఈ ప్రాంత ఎంపీగా పనిచేసిన సీఎం రేవంత్ రెడ్డి కి నియోజకవర్గ సమస్యలపై అవగాహన ఉందని, సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు మల్రెడ్డి యాదిరెడ్డి, ప్రధాన కార్యదర్శి కృష్ణమోహన్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు నేలపాటి రామారావు పాశం అశోక్ గౌడ్ బుడ్డా సత్యనారాయణ, మెగావత్ గణేష్ నాయక్, పన్యాల జైపాల్ రెడ్డి, కర్మా న్వాట్ దేవాలయ డైరెక్టర్లు, దిండు ప్రవీణ్ గౌడ్, ఓరుగంటి నరేష్, జిహెచ్ఎంసి ఈఈ కార్తీక్, జలమండలి డిజిఎం రాజగోపాల్, ఏఈ విగ్నేశ్వరి, సాయి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## సమీక్ష సమావేశం నిర్వహించిన పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి





**పాలకుర్తి, విశాలభారతి:**

మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పాలకుర్తి, దేవరుప్పుల, కొడకండ్ల, తొర్రురు, పెద్దవంగర, రాయపర్తి, మండలాలకు చెందిన వ్యవసాయ శాఖ అధికారులతో పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ పరిధిలోని వివిధ మండలాల్లో వ్యవసాయ రంగ అభివృద్ధి, రైతుల సమస్యలు, హామీ ధరల అమలు, విత్తనాలు, ఎరువుల సరఫరా వంటి అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పాలకుర్తి నియోజకవర్గం పూర్తిగా వ్యవసాయ ఆధారిత మండలాలే. ఇక్కడి రైతులు కాలానికి అనుగుణంగా సాగు పద్దతులను అవలంబిస్తున్నారు. అందుకే వారికి కావాల్సిన వనరులు, సూచనలు, తగిన మద్దతు సరైన సమయంలో అందించాలి. వ్యవసాయ శాఖ అధికారులు ప్రతి గ్రామానికి, ప్రతి రైతుకు అందుబాటులో ఉండాలి. విత్తనాలు, ఎరువులు దొరకడం ఆలస్యం అయితే, సీజన్ పూర్తిగా దెబ్బతింటుందని అన్నారు.